కథ

# ప్రేమలేఖ

**హలో! నాకు తెలుసు మీరు షాక్ తింటారని, ఎవరా అని ఆశ్చర్యపోతారని, తర్వాత వాట్ నాన్సెన్స్ అనుకుంటూ చింపేయ బోయి మానుకొని, ఓకే, లెట్‌మీ గివ్ యిట్ ఎ ట్రై అనుకొని, చైర్‌లో కూర్చుని కాలుమీద కాలు వేసుకొని వెనక్కిజారబడి నింపాదిగా చదవటం మొదలుపెడతారని. చూసారా? ఎంత కరెక్ట్‌గా చెప్పానో. నాకు ఎందుకో అనుమానంగా ఉందండి, ప్రేమలేఖ వ్రాయడం యిలా కాదేమో అని. అప్పటికీ అనుకున్నా పవన్ హెల్ప్ తీసుకుందామని.**

(వాడునా బెస్ట్ ఫ్రెండు లెండి) కానీ, సన్నని వర్షపు తుంపర్లకి తడుస్తూ, ఒంటరిగా, స్వెటర్ నడుముకి చుట్టుకొని, చేతులు ముందుకు గట్టిగా ఫోల్డ్‌చేసి, అప్పుడప్పుడే మొలుస్తున్న మెత్తని పచ్చికపై ఒక్కరే నడుస్తూ వెళ్తూ ఉంటే మనకి వచ్చే ఆనందం, ఆహ్లాదం, జోరుగా వర్షం కురుస్తుండగా ఓ పది మంది ఫ్రెండ్సు కలిసి గోలగోలగా అరుస్తూ తడుస్తూ చిందులేస్తే రాదుకదండీ. అందుకే పవన్ సాయం లేకుండానే ఈ లేఖ, ఐమీన్, లెటర్ వ్రాద్దామని నిర్ణయించుకున్నాను.

కంపారిజన్ చాలా చెత్తగా ఉంది కదండీ. ఏం చెయ్యను, యిది నా మొదటి ప్రేమలేఖ. తప్పులు దొర్లటం సహజమనుకుంటా. ఊహూ! సమర్థించు కోవట్లేదు. ఊ...ఎలా మొదలెట్టను? క్షమించండి. మొదలెట్టి సగం పేజీ అయిపోయింది కదా. పోనీ ఎలా చెప్పను అననా? యిది బాగుంది. మీరేమి నా క్లాసుమేట్ కాదు. అలా అని మీ ఎదు రింటి అమ్మాయి కాదు. మరి బస్‌స్టాప్‌లో రోజూ కలుస్తున్నామా?, అదీకాదు. మరి ఎవరు మీరు? ఐ మీన్, నేను? ఛ! తడబడుతున్నా కదా, మీ అందం కాదు నన్ను ఆకర్షించింది. బికాజ్, మీరేమీ ఐశ్వర్యారాయ్ కాదుకదా. సారీ, హర్ట్ అయ్యారా? ఆడపిల్లల అందాన్ని మెచ్చుకుంటే వాళ్ళని తొందరగా మనవైపు తిప్పుకోవచ్చు అంటారు. ఎందుకంటే అందం వాళ్ళ బలహీనత. అది వాళ్ళ తత్వం అంటారు. కానీ, నాకు అలా మెచ్చుకోవడం ఇష్టం ఉండదు. అది నా తత్వం. మరి మీ వ్యక్తిత్వానికా నేను ఆకర్షితమైంది? అవును! అంటే అదీ అబద్ధమే అవుతుంది. బికాజ్, వీ హార్డీ మెట్. పరిచయం అస్సలు అవ్వందే. మరి ఏంటి? నిజం చెప్పనా?....నాకూ తెలీదు. ఆశ్చర్యపోతున్నారా? నేనైతే షాక్ తిన్నాను.

అందం, డబ్బు, వ్యక్తిత్వం–ఈ మూడే ప్రేమకి దారి తీస్తూఉంటాయి. అనుకుంటూ వచ్చాను యింత కాలం. కానీ నా ఈ ఆలోచన తప్పు అని మీ పట్ల నా ప్రేమ రుజువు చేసింది. మీరేమంటారు? నవ్వుకుంటున్నారా? నవ్వుకోండి, ఓరి పిచ్చోడా! అని కూడా అనుకోండి. అభ్యంతరం లేదు కానీ, నా ప్రేమని మాత్రం తిరస్కరించవద్దు. ...ప్లీజ్, ప్లీజ్! అని అంత దీనంగా అడిగానని, కాదంటే విషం తాగేసే కాటగిరీ అని కొట్టి పారేయకండేం... నేనేంటో, ఎవర్నో మీకు ఇప్పుడే తెలియజేసేస్తే ఎక్సైట్‌మెంట్ ఏముంటుంది. అందుకే సస్పెన్స్ కంటిన్యూ చేస్తాను. కోపగించుకోకండి. త్వరలోనే కలుస్తాంగా.

మరి సెలవా?

మీ

"కింద అర్థం పర్థం లేని సంతకం. ఎవరు నేహా?", లెటర్ చదవడం పూర్తి చేసి నీట్‌గా మడచి నేహాకి తిరిగి యిస్తూ అడిగింది ప్రీతి.

"యింకెవరు? మా అక్కినేని నాగార్జున!", అల్లరిగా జవాబిచ్చింది నేహా. "థాంక్స్!", అంది షారన్ కిటికీలోంచి బయటకి చూస్తూ వున్నదల్లా ఒక్కసారే వాళ్ళవైపు తిరిగి.

"ఎందుకు?", ఆశ్చర్యంగా అడిగింది నేహా.

"టామ్‌క్రుయిజ్ అననందుకు",

నేహా కోపంగా షారన్‌ని చూసి ఏదో అనేంత లోకి అప్పటికవరకు మౌనంగా వుండి వింటున్న శ్రుతి, "ప్రీతీ, వీళ్ళిద్దరూ దేన్నీ సీరియస్‌గా తీసుకోరెందుకు? అంత సీరియస్‌గా ఒక అబ్బాయి లవ లెటర్ వ్రాస్తే నాగార్జున, టామ్‌క్రయిజ్ అంటూ వేళాకోళాలాడతారెందుకు?", అంటూ అమాయకంగా తన సందేహాన్ని బయటపెడుతున్న ఆ పిల్లికళ్ళ అమ్మాయిని చూస్తుంటే నవ్వాగలేదు ముగ్గురికి.

షారన్ అంది, "ఆల్‌రైట్ శ్రుతి! నీ సలహాన్ని పాటిద్దాం", అని నేహా వైపు తిరిగి, "చెప్పండి మేడమ్, ఎంత మంది రోమియోలు రోజూ మీ వెనకు పడుతూవుంటారు?", అంటూ పేపర్, పెన్ తీసుకుంది నోట్ చేసుకోడానికి.

"కౌంట్‌లెస్!", అంది నేహా భుజాలు ఎగరేస్తూ. "ఆహా! ఓహో! మొహం చూడు. మన కాలేజ్ ప్రెసిడెంట్, ఆదే ఆ ఎత్తుపళ్ళ నగేశ్ తప్పించి నాకెవ్వరూ కనిపించలేదు నీ వెనకు పడటం. షూర్, వాడే వ్రాసుంటాడు. అనుమానం లేదు!", అంది షారన్ టీజింగా.

"ఛీ!వాడా! వాడికంత ధైర్యం కూడానా? నో! నెవర్! వాడుకాదు. కానే కాదు.



ఇంకెప్పుడన్నా వాడి మాట ఎత్తావంటే చూడు, ఆ చెంపా ఈ చెంపా వాయించేస్తా జాగ్రత్త!" బెదిరించింది నేహా.

"మరి మన బాడీగార్డు సంగతో?", బలంగా, ఎత్తుగా ఉండి రోజూ వాళ్ళ వెనకే పళ్ళికిలించు కుంటూ వెనకబడే అబ్బాయిని గుర్తు చేసుకుంటూ అంది శ్రుతి.

"వాడ! వెనక్కి తిరిగి ఒక సీరియస్ లుక్ యిస్తే చాలు గడగడలాడిపోతాడు. వాడి కంత కాన్ఫిడెన్స్ కూడానా? కాదు. బాడీగార్డు కాదు. షారన్, వాడి పేరు కొట్టేయ్."

"ఆ....అయితే ఐ.ఎ.ఎస్ అయివుంటాడు!", రోజూ బస్‌స్టాప్‌లో వాళ్ళకి ఫోజు కొట్టే నల్లబ్బాయి సడన్‌గా బుర్రలో స్ట్రైక్ అయి అంది ప్రీతి.


"నేహా, కలెక్టర్స్ కూడా నీ వెనక పడ్తున్నారా?", ఎంతో ఆశ్చర్యంగా, ఎడ్మైరింగా నేహాని చూస్తూ శ్రుతి అంటుంటే పగలబడి నవ్వేసారు ముగ్గురూ.

ప్రీతి అంది, "శ్రుతీ, ఐ.ఏ.ఎస్ అంటే యిండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ కాదు. ఇన్విసిబల్ ఆఫ్టర్ సన్‌సెట్ అర్థమైందా, మొద్దూ! ఆ నల్లబ్బాయి ఎంత నలుపంటే, చీకటి పడితే కనిపించడు. నిజం! అందుకే ఆ పేరు పెట్టాం.", అని నేహా వైపు తిరిగి, "ఏమంటావ్? ఐ.ఎ.ఎస్ అంటావా?", అంది నవ్వుతూ

"ఊహూ!", తల అడ్డంగా ఊపుతూ అంది నేహా. "వాడికంత యింటెలిజెన్స్ లేదు. వాడు కాదు."

షారన్ ప్రీతి వంక చూసి కన్నుకొట్టి, "ప్రీతి వింటున్నావా? ధైర్యం, కాన్ఫిడెన్స్, యింటెలిజెన్స్! ఉత్తరం చదివే ఫ్లాట్‌గా పడిపోయింది మన నేహా! ఇంక అతను ముందుకొచ్చి కనిపిస్తే?"

"సారీ షారన్, నిన్ను నిరుత్సాహపరుస్తున్నా ఆ వ్రాసింది ఎవరో తెలిస్తే సీదా వెళ్ళి వాడి ఆ చెంపా ఈ చెంపా వాయించేస్తాను".



ప్రీతి నవ్వి, "అబద్ధం! నువ్వా పని చేయవు. ఎందుకంటే......", అంటూ ఆపి, హెసిటేట్ చేస్తూ నెమ్మదిగా అంది, "ఎందుకంటే, యుఆర్ యింప్రెస్ట్ బైహిమ్".

నేహా ప్రీతిని ఆశ్చర్యంగా చూసింది, ఆ విషయం ఆమె అంత తొందరగా కనిపెట్టేసినందుకు. తరువాత నవ్వి, "ప్రీతీ, నట్టి ం యింప్రెస్ట్ కాదు. ఐయామ్ టూడామ్ కానీ, నేను నాభావాలను చూపించను. అందరూ మామూ

లుగా ఎలా రియాక్ట్ అవుతారో అలానే రియాక్ట్ అవుతాను."

"అంటే?", అడిగింది శృతి ఆసక్తిగా.

"అంటే, తిడతాను. నీ పని నువ్వు చూసుకో అంటాను"

"అతను వినకపోతే? నీతోనేనా బిజినెస్ అంటే?"

'ఐవిల్ యిగ్నోర్ హిమ్"

'అయినా వదలకపోతే?"

లేదు! వదిలేస్తాడు. ఎందుకంటే అతను ఆత్మాభిమానం ఉన్న అబ్బాయి కాబట్టి."

ప్రీతి ముందుకొచ్చి అనుమానంగా నేహాని చూస్తూ నిజం చెప్ప నేహా, నీకెలా తెలిసింది? అతను నీకు తెలుసుకదా",

కాదు తెలీదు. తెలియనవసరం లేదు. ఎందుకంటే బుర్ర ఉన్న అమ్మాయి అయినా ఆ ఉత్తరం చదివిన వెంటనే ఆ అబ్బాయి కారెక్టర్‌ని యిట్టే ఎనలైజ్ చేసెయ్యగలుగుతుంది."

వాట్ డూయూమీన్? మాకు బుర్ర లేదనా?", ఉక్రోషంగా అన్నారు ముగ్గురూ ఒక్కసారే.

"ఎక్సాక్ట్‌లీ", నవ్వుకుంటూ అంది.

"నో! యూ ఆర్ రాంగ్", అంది ప్రీతి తల అడ్డంగా ఊపుతూ.

"అతను నిన్ను వదిలేస్తాడు అనుకుంటున్నావు కానీ, కాదు."

"ఎందుకు?"

"ఎందుకంటే, అతనికి ఆత్మాభిమానమే కాదు. ...గల కూడా ఎక్కువే".

◆ దిగ్జి సృజన

"ఎలా తెలిసింది?"

"ఏ బుర్ర ఉన్న అమ్మాయైనా......"

"చాలు చాలు. అర్థం అయ్యింది", అంటూ ప్రీతి మాటలని మధ్యలోనే నేహా కట్ చేసేస్తుంటే మిగతా ముగ్గురూ గట్టిగా నవ్వేస్తారు.

* * *

ఈ సంభాషణ జరిగిన ఓ వారం రోజుల తర్వాత నేహా కాలేజ్ నుంచి వచ్చేటప్పటికి తన గదిలో టేబుల్ పైన ఓ గులాబీ రంగు కవరుపై తన పేరు అందంగా ఒద్దిగ్గా వ్రాసి వుంటడం చూసి ఆత్రంగా అందుకొని తెరచింది.

"హలో! గుర్తున్నావా? మర్చిపోరని నాకు తెలుసు. నో! ఓవర్ కాన్ఫిడెన్స్ కాదు. టెన్షన్ ఫీల్ అయ్యారు కదూ, ఈ వారం అంతా? ఆఫ్‌కోర్స్, నేను కూడా వెంటనే ఇంకో ఉత్తరం వ్రాసేద్దామని టెంప్ట్ కూడా అయిపోయా.

కానీ, మరీ చులకన అయిపోతానేమో అని కష్టపడి ఈ వారం అంతా నన్ను నేను నిగ్రహించుకున్నా. అంత మాగ్నటిజమ్ ఉందా మీలో? కాంప్లిమెంట్ యిచ్చానండీ, థాంక్స్ చెప్పరేం? పవన్‌కి చెప్తే మీకు లెటర్ వ్రాసానని విని ఏ మన్నాడో తెలుసా?

"ఒరేయ్, ఫూల్! అంత చెత్తగా వ్రాసావా, లవ్ లెటర్? ఒక భావం, భాషా, భావుకత్వం లేకుండా", అని. చెప్పండి, అవి అవసరమా? నాకు అనిపించలే. ప్రేమలేఖలో కవిత్వం మేళవించి వ్రాస్తే సీరియస్‌నెస్ మిస్ అయినట్లు అనిపించదూ? పోయెట్రీ వ్రాయడం రాదని చెప్పవోయ్. సీరియస్‌నెస్ మిస్ అవుతుంది, ప్రాక్టికల్‌గా ఉండదు అని చెప్పి డిఫెండ్ చేసుకోవడం ఎందుకు? అని తిట్టుకుంటున్నారా? పవన్ కూడా అదే అని, "అబ్ వో లడ్కీ తుమ్హారీ హాథ్ సే గయీ సమ్‌జో?" అంటూ గాలి తీసెయ్యబోయాడు.

కానీ, నేను ఒప్పుకోలేదు. బెట్‌కట్టా! ఆ అమ్మాయి నా లైఫ్ పార్ట్నర్ అవుతుంది చూడూ అన్నా! మీరేమంటారు? కాదంటారా? నిరుత్సాహపరుస్తారా? లేక వచ్చి నా, ఆ చెంపా ఈ చెంపా వాయించేస్తారా?

"ఓ షిట్!", అంటూ లెటర్ టక్కున మూసేసింది నేహా. తల అటూ ఇటూ ఊపుతూ, మళ్ళీ తెరచి ఆఖరి వాక్యం మళ్ళీ చదవింది.

"యీడియట్, స్టుపిడ్, ఫూల్! యస్! నేనే! నిజ్జంగా నేనే!", అంటూ విసిరి కొట్టింది ఉత్తరాన్ని టేబుల్ మీదకి.

"ఎంత ఈజీగా మోసపోయాను, ఎంత తొందరగా నమ్మేసాను!" ఆరోజంతా అసహనంగానే గడిపింది నేహా.

తర్వాతరోజు కాలేజ్‌కెళ్ళి దూరం నుంచి చెట్టుకింద కూర్చుని బాతాఖాని వేసుకుంటున్న తన ముగ్గురు స్నేహితులని చూసి ఆలస్యం భరించలేనట్లు పరిగెట్టుకెళ్ళి ఒగురుస్తూ:

"రండి కాంటీన్ కెళ్దాం", అంది.

(మిగతా 51వ పేజీలో)

(47వ పేజీ తరువాయి)

"మరి క్లాస్?', ప్రశ్నించింది షారన్.
"ఆజ్ బండ్‌కర్దో యార్", అంటూ ఆమె కాంటీన్ వైపు వెళ్ళిపోతుంటే అనుసరించక తప్పలేదు వాళ్ళకి.
"శివా! మూడు వేడి వేడి కాఫీ, ఒకటి నార్మల్ చాలు", అని కాంటీన్‌లో పని చేసే అబ్బాయికి చెప్పి చైర్ లాక్కుని కూర్చుంది. మిగతా ముగ్గురు కూడా వచ్చి ఆమెకి ఎదురుగుండా కూర్చున్నారు. ప్రీతి అంది, "మా ముగ్గురికే వేడి వేడిగా ఎందుకు?"
"ప్రేమ పొంగిపోయి, అంటానని పొరబడొద్దు"
"మరి ఎందుకు?"
"మీ నోళ్ళు కాలడానికి?", కసిగా అంది.
"ెందుకంత కోపం?", క్యూరియస్‌గా అడిగింది
నేహా ఆమె అన్నది పట్టించుకోకుండా,
ియర్ ఎంత పర్సెంటేజ్ వచ్చింది?"

"ఫస్ట్!", ారన్.
"స్పోర్ట్స్‌లో?"
"అగైన్ ఫస్ట్!", ఈసారి ప్రీతి అంది భుజాలు ఎగరేస్తూ "కాలేజ్‌కి నేను?"
"వైస్ ప్రెసిడెంట్"
"జీ.కేలో నేను?"
"పర్ఫెక్ట్"
"యింత తెలిసి, నన్ను ఫూల్ చేయగలరని ఎలా అనుకున్నారు?"
"నిన్ను ఫూల్ ఎవరు చేసారు నేహా?", అమాయకంగా అడుగుతున్న శృతికి ఒక సీరియస్ లుక్ యిచ్చి అంది,
"యి ఏంటి?"
"వేడి వేడి కాఫీ!"
"మొహం మీద పోసేస్తాను జాగ్రత్త! నిజం చెప్పండి. మీ ముగ్గురిలో ఎవరు వ్రాసారా లెటర్స్?"
వాళ్ళేం ఆశ్చర్యపోలేదు. బహుశా నేహా కోపం చూసి కనిపెట్టారేమో. ముగ్గురూ ఒకరి మొఖాలు ఒకరు చూసుకొని నవ్వుతూ, "ముగ్గురమూ", అని కూల్‌గా ఏక కంఠంతో అంటుంటే ఏడుపు మొహం పెట్టింది నేహా.
"ఛ! నిజంగానే టాల్, డార్క్ అండ్ హ్యాండ్సమ్ అబ్బాయి వ్రాసాడని ఎంత ఆనందపడిపోయానో, యింత మోసం చేస్తారా", అంది.
"ప్రీతి నవ్వి," ఊరికే, ఏడిపిద్దామని. ఇంతకీ మేము ఎక్కడ పొరపాటు చేసాము?"
ఒక్కొక్కళ్ళనీ తినేసేలా చూస్తూ, నెమ్మదిగా అంది నేహా, " 'ఆ చెంపా ఈ చెంపా వాయించేస్తాను' దగ్గర. అది నా ఊతపదం అని మీ ముగ్గురు రాక్షసులకే తెలుసుకదా!"



## ట్వేం'కిల్' చేస్తున్నజోక్స్

ట్వింకిల్ మహాగడుసైన పిల్ల. సెన్సాఫ్ హ్యూమర్ చాలా ఎక్కువ. పది అడగండి టక్కున రియాక్టవుంది. ఆ మధ్య ఎవరో అమ్మడ్ని చూసి 'ట్వింకిల్‌జీ మీ బాయ్‌ఫ్రెండ్‌కి ఇంకా చాలా మంది గరల్ ఫ్రెండ్స్ వుంటే ఏం చేస్తారు అని వుడికించబోయారట! ఆ ఏంచేస్తాను! కండోమ్స్ ఫ్యాక్టరీ పెట్టుకుంటాను చాలా! అని తిప్పికొట్టిందంట. ఓ రోజు సుస్మితా ఎదురు పడింది ట్వింకిల్‌కి! హాయ్‌హాయ్‌లు పూర్తయిన తర్వాత ట్వింకిల్ సడన్‌గా సుస్మితాజీ మీరు గ్లిజరిన్ ఎక్కడ కొంటారు అందట. కాస్సేపటికి గాని సుస్మితకు బల్బు వెలగలేదు. ఈ మధ్య ఏదో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సుస్మిత విలేకరుల ముందు బావురు మంది. అది వొట్టి బూటకం అని తేల్చడానికి అవుట్‌రేట్‌గా అందరు ముందు ఈ జోక్ పేల్చింది ట్వింకిల్, ఎంతయినా డింపుల్ కూతురు కదా? ఆ మాత్రం స్పార్క్ వుండొద్దు.


మిమిక్రీ ఆర్టిస్టులకు
విజ్ఞప్తి

మిమ్మల్ని రాష్ట్ర ప్రజలకు మేం పరిచయ చేస్తాం. మా ఫోటో మిమిక్రీలో మీ స్పెషాలిటీస్, ఎన్ని ప్రోగ్రామ్‌లు ఇచ్చింది, మీకొచ్చిన అవార్డుల వివరాలు రాసి పంపండి. ఈ వారం మిమిక్రీ స్టార్ శీర్షికలో ప్రచురిస్తాం.

**రూ. 2,50,000/-ల విలువైన బహుమతులు గెలుపొందండి**

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

**ప్రత్యేక బహుమతి:** హీరోహోండా మోటార్ సైకిల్ (లేదా) చేతక్ స్కూటర్, కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

**కన్సొలేషన్ బహుమతులు:**
'మ్యూచువల్ బెనిఫిట్ పథకము క్రింద కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.

పై ఉదాహరణ ప్రకారం పోస్ట్‌కార్డ్/ ఇన్‌ల్యాండ్/ ఎన్వలప్‌పై 9 గడులను రూపొందించండి. 6 నుండి 14 వరకు గల అంకెలను వాడండి. అడ్డముగా, నిలువుగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 30 రావాలి.
ఒక అంకెను ఒక్కసారి మాత్రమే వాడాలి. మీ ఎంట్రీలను పోస్ట్‌కార్డ్/ ఇన్‌లాండ్/ ఎన్వలప్‌పై వ్రాసి 10 రోజులలోగా చేరులా ఆర్డినరీ పోస్ట్ ద్వారా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటన్ వాచ్ గోల్డ్ చైన్ బహూకరించబడును.

**SANDEEP TRADERS (A.ISV)**
Post Box No 14, NEW DELHI-110 008